## 'నీట్'కు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షకు హాజరు కానున్న 240 మంది విద్యార్థులు**

ఖిలావరంగల్, మే 2: మామునూరులోని జవహర్ నవోదయ కేంద్రంలో ఈ నెల 4న నిర్వహించనున్న నీట్ నిర్వహణకు పటిష్ఠ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అనుమతి ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు సెంటర్‌లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లొద్దని తెలిపారు. అడ్మిట్ కార్డుతోపాటు లేటెస్ట్ పాస్‌ఫొటో సైజ్ రెండు ఫొటోలు, ఐడీ ప్రూఫ్‌ను వెంట తీసుకెళ్లాలని సూచించారు.

**పటిష్ఠ పోలీస్ బందోబస్తు**

సుబేదారి: ఈ నెల 5న నీట్ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో మొత్తం 13 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. నీట్‌కు 5,260 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమల్లో ఉంటుందన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి


రమణ(ఫైల్)

వర్ధన్నపేట, మే 2: మండలంలోని డీసీతండా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నీలగిరిస్వామితండాకు చెందిన బానోత్ రమణ (25) ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

**SUMMONS FOR SETTLEMENT OF ISSUE IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA**
**O.S.No. 146 of 2023**
**Between:**
Bijja Vinoda @ Takkedu Vinoda ...Plaintiff
And
Gadipelli Ravinder & Others ...Defendants
To
Third Defendant
Vankamamidi Prasada Rao, S/o. Brahmananda Rao, Aged 81 years, Occ: Pvt. Employee, R/o. H.No. 2-10-47, Waddepally, Hanumakonda City and District.
The Plaintiff Bijja Vinoda @ Takkedu Vinoda has filed a suit for permanent injunction over the suit schedule property against you also third Defendant for your appearance into the Court, summons were sent through Court and Regd. Post to your address, but you made unserved the summons. Therefore, you are to be appear on 23-06-2025 personally or through an Advocate failing which the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
**T.RAMANAKAR RAJU,**
B.Sc., LL.M., **Advocate**
H.No. 8-10-69, Warangal,
**Cell No. 9866574515.**
Date: -05-2025, Hanumakonda.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఉచిత కంప్యూటర్ శిక్షణ**
★ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లీ, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply.
NTW-6585

**PLOT FOR SALE**
★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/- మాత్రమే. వివరాలకు: 7989747927.
NT-330890

**CHANGE OF NAME**
★I, BOINI RAVINDAR, S/o. Malla Reddy Boini, R/o. 2-1-539/E, Adharsha Colony, Road No. 09, Hanamkonda, TS-506 001. Changed My Name as BOINI RAVINDER REDDY, S/o. Malla Reddy Boini.
NT-342903

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565


నర్సంపేట : వ్యవసాయ మార్కెట్‌లో కొట్టుకుపోయిన మక్కలు


నర్సంపేట : వర్షానికి నేలవాలిన వరి పంట


ఖానాపురం: బుధరావుపేటలో గాలికి నేలమట్టమైన విద్యుత్ స్తంభాలను పరిశీలిస్తున్న అధికారులు

# చెడగొట్టు వాన

- ఈదురుగాలుల బీభత్సం
- మార్కెట్‌లో కొట్టుకుపోయిన మక్కలు, ధాన్యం
- నేలవాలిన వరి పంట
- రైతులకు తీవ్ర నష్టం
- ఇండ్లపై కూలిన చెట్లు, విరిగిన విద్యుత్ స్తంభాలు

నర్సంపేట, మే 2: నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజామున ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. సుమారు గంటన్నరపాటు కురిసిన వర్షం అన్నదాతను కోలుకోలేని దెబ్బ తీసింది. మామిడి, మిర్చి, పసుపు, వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నర్సంపేట పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేతికొచ్చిన వరి పంట నేలవాలింది. పలు ఇండ్ల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. పట్టణంలోని ద్వారకపేట, మండలంలోని ముగ్దుంపురం, ఇటుకాలపల్లి, రాజపల్లి, లక్నేపల్లి, గురిజాలలో మామిడితోటల్లోని కాయలు నేలరాలాయి. మహేశ్వరం, లక్నేపల్లిలో నర్సంపేట–వరంగల్ ప్రధాన రహదారి, నర్సంపేట–మల్లంపల్లి ప్రధాన రహదారుల్లో భారీ వృక్షాలు విరిగి పడ్డాయి. పట్టణంలోని పలు వార్డుల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. రైతులు కల్లాలు, ప్రధాన రహదారుల వెంట ఆరబోసిన మక్కలు, ధాన్యం తడవడంతోపాటు వరదకు కొట్టుకుపోయాయి. అదేవిధంగా కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి తడిసిపోయింది. కాగా, ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ ఇన్‌చార్జి డైరెక్టర్ టి.మధుసూదన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డివిజన్‌వ్యాప్తంగా 45 విద్యుత్ స్తంభాలు విరిగిపడినట్లు తెలిపారు. డివిజన్‌లోని నర్సంపేట పట్టణం, రూరల్, ఖానాపురం, గిర్నిబావి, చెన్నారావుపేట, నల్లబెల్లి మండలాల్లో నష్టం వాటిల్లినట్లు చెప్పారు. మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో మక్కలు, ధాన్యం వరదకు కొట్టుకుపోవడంతో రైతులు కంటతడి పెట్టారు.

**అకాల వర్షం.. అపార నష్టం**


ఖానాపురం: పాకాల ఆయకట్టులో నేలవాలిన వరి పంటను చూపుతున్న బాధిత రైతు

ఖానాపురం/దుగ్గొండి/చెన్నారావుపేట/ గీసుగొండ: మండలంలో గురువారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో అపార నష్టం వాటిల్లింది. పాకాల ఆయకట్టులో వేలాది ఎకరాల్లో కోతకొచ్చిన వరిపంట నేలవాలింది. ఈదురుగాలులకు మండలవ్యాప్తంగా ఐదు ఇండ్లు నేలకొరిగాయి. 12 విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. పలుచోట్ల భారీ వృక్షాలు కూలిపోయాయి. పాకాల ఆయకట్టులో నేలవాలిన వరి పంటను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. 60 శాతానికి పైగా పంటకు నష్టం జరిగినట్లు వారు తెలిపారు. రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని నాయకులు ఆబోత్ అశోక్, సోమయ్య, బైస అశోక్, కుమార్, బాలు, సదర్‌లాల్, కోటి కోరారు. దుగ్గొండి మండలంలో పది విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఈ గౌతమ్ శుక్రవారం తిమ్మంపేటలో పర్యటించారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఏఈ ప్రత్యూష, వర్క్ ఇన్‌స్పెక్టర్ అజీమ్ పాషా ఉన్నారు. చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట నేలమట్టమైంది. పాపయ్యపేటలో ఖాజాపాషా, మేగ్యానాయక్ ఇంటి పైకప్పులు ధ్వంసమయ్యాయి. మండల కేంద్రంలోని నెక్కొండ–నర్సంపేట ప్రధాన రహదారిపై భారీ వృక్షం విరిగి పడింది. పాతముగ్దుంపురం శివారులో వరి పంట పూర్తిగా నేలవాలింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచి ముద్దయింది. గీసుగొండ మండలంలోని కొమ్మాల, మచ్చాపురం తదితర గ్రామాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. కొందరి ఇంటి పైకప్పు రేకు లు ధ్వంసమయ్యాయి. మండలంలో రెండు రోజులుగా తెల్లవారుజామున వేగంగా ఈదురుగాలులు వీస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.


దుగ్గొండి: కూలిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ గౌతమ్


చెన్నారావుపేట: పాతముగ్దుంపురం గ్రామంలో గాలి వానకు నేల వాలిన వరి పంట


చెన్నారావుపేట: నెక్కొండ–నర్సంపేట ప్రధాన రహదారిపై కూలిన చెట్టు


ఖానాపురం: పాకాల ఆయకట్టులో నేలవాలిన వరిపంటను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొండూరులో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

రాయపర్తి, మే 2: బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భరోసా ఇచ్చారు. కొండూరుకు చెందిన గోలి సంపత్‌రెడ్డి, జక్కుల అనిల్, కొమ్ము మల్లయ్య కుటుంబాలు, పోతిరెడ్డిపల్లిలో ప్రమాదవశాత్తు గాయపడిన మందపురి సతీశ్‌ను శుక్రవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎర్రబెల్లి వెంట పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, నాయకులు పూస మధు, కర్ర సరిత, రవీందర్‌రెడ్డి, జక్కుల వెంకట్‌రెడ్డి, దేశగాని ఉపేందర్, వేణుగోపాల్‌రెడ్డి, చిలువేరు సాయిగౌడ్, అంజయ్య, ఎన్.రాములు, రవికుమార్ పాల్గొన్నారు.


నర్సంపేట: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సత్యవాణి


## క్రీడా శిబిరాలను వినియోగించుకోవాలి

నర్సంపేట/కాశీబుగ్గ, మే 2: వేసవిలో నిర్వహించే క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు, యువకులు వినియోగించుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి సత్యవాణి కోరారు. వల్లభ్‌నగర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కబడ్డీ, రెజ్లింగ్ క్రీడా శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. కబడ్డీ, రెజ్లింగ్ శిక్షణను వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్, జిల్లా ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ సోనబోయిన సారంగపాణి, గుండేటి రవీందర్, ఈసాల లక్ష్మయ్య, ఉడుతల శ్రీకాంత్, యాట రవికుమార్, సిరపురపు మహేశ్, ఉరుసుల శేఖర్, వరప్రసాద్, సుమన్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ హ్యాండ్‌బాల్ కోచింగ్‌ను డీఎస్‌డీవో సత్యవాణి ప్రారంభించారు. కార్యక్రమంలో జై కిసాన్ జై జవాన్ సంస్థ చైర్మన్ ఇట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.


తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళితులు

## కుల వివక్ష నిర్మూలనకు సహకరించాలి

రాయపర్తి, మే 2: కుల వివక్ష నిర్మూలనతోపాటు సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ కోరారు. మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాస్‌రావు, ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్, గిర్దావర్లు కొయ్యాడ చంద్రమోహన్, తోట సంధ్యారాణి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ బిర్రు మహేందర్ పాల్గొన్నారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కూడా ప్రజలు కులమతాలు అంటూ తమ మధ్య అడ్డుగోడలు నిర్మించుకోవడం సరికాదని తహసీల్దార్ అన్నారు. పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో జరిగిన ఘటన అత్యంత బాధాకరమన్నారు. పునరావృతమైతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పలు సమస్యలపై దళితులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కందికట్ల విజయ్‌కుమార్, అయిత రాంచందర్, రాజు, జంపయ్య, పీరని రాజు పాల్గొన్నారు.


నల్లబెల్లి: మేడెపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం

## అక్రమాలకు తావులేకుండా కొనుగోళ్లు

నల్లబెల్లి/సంగెం, మే 2: అక్రమాలకు తావులేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు నల్లబెల్లి ఏపీఎం సునీత అన్నారు. మండలంలోని మేడెపల్లి, నల్లబెల్లి, గోవిందాపూర్, కొండాపూర్‌లో శుక్రవారం ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి తాలు, మట్టి లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. అలాగే, నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోలులో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. సంగెం మండలంలోని మొండ్రాయిలో ఊకల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ బొమ్మాల రమేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి కల్యాణి, మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణారావు, సీఈవో ఉప్పుల రమేశ్‌బాబు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.


గ్రీన్‌ఫీల్డ్ హైవేకు హద్దులు ఏర్పాటు చేయిస్తున్న తహసీల్దార్

## గ్రీన్‌ఫీల్డ్ హైవేకు హద్దుల ఏర్పాటు

గీసుగొండ, మే 2: మండలంలోని బొడ్డుచింతలపల్లి, మనుగొండ గ్రామాల శివారులో 13 కిలో మీటర్ల నేషన్ గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం సేకరించిన 42 ఎకరాల భూముల్లో శుక్రవారం హద్దులు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రియాజుద్దీన్ తెలిపారు. బొడ్డుచింతలపల్లి నుంచి ఊకల్ వరకు హద్దులు నిర్ణయిస్తామన్నారు. పరిహారం అందించి పనులు పూర్తి చేస్తామని, మిగతా రైతులకు పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆర్ఐ సాంబయ్య, శ్రీధ ర్, ఇన్‌చార్జి సీఐ రాఘవేందర్‌రావు, ఎస్సై ప్రశాంత్‌బాబు పాల్గొన్నారు.

**శివనగర్‌లో చోరీ**


కరీమాబాద్, మే 2: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మిల్స్‌కాలనీకి చెందిన రమేశ్ ఏప్రిల్ 28న కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. ఈ నెల 1న ఇంటి తలుపులు తెరిచి ఉండగా స్థానికులు రమేశ్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఇంటికి చేరుకున్న బాధితుడు 10 గ్రాముల బంగారం, ట్యాబ్, రూ. 5 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## ధూపదీప నైవేద్య పథకానికి దరఖాస్తులు

వరంగల్, మే 2: గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న ధూప దీప నైవేద్య పథకానికి దేవాదాయ శాఖ దరఖాస్తులు ఆహ్వానించింది. ఎంపికైన ఆలయాలకు ప్రతినెలా రూ. 4 వేలతోపాటు అర్చకులకు రూ. 6 వేల గౌరవ భృతి చెల్లిస్తారు. ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ తెలిపింది. దరఖాస్తులను దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్ట్

నల్లబెల్లి, మే 2: గంజాయి తరలిస్తున్న మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై గోవర్ధన్ కథనం ప్రకారం.. మండలకేంద్రంలో గురువారం ఉదయం 10 గంటలకు బస్టాండ్ సెంటర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులను చూసి మహిళ పారిపోయేందుకు యత్నించింది. అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా, తన వద్ద ఉన్న గంజాయిని మొగిలిచర్లలో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు ఒప్పుకుంది. రూ. 1500 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకొని ఆమెను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఆమె ములుగు జిల్లా సోమ్లతండాకు చెందిన బానోత్ తులసిబాయ్‌గా గుర్తించారు.


బక్కమ్మ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులు

## శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు

ఖానాపురం, మే 2: మండలంలోని బుధరావుపేటకు చెందిన చీమల బక్కమ్మ(105) జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధురాలైన బక్కమ్మ 105వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా 121 మంది కుటుంబ సభ్యులు కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం.

**ఘనంగా శంకర జయంతి వేడుకలు**

వర్ధన్నపేట, మే 2: ఆదిశంకరాచార్యులు జయంతి వేడుకలు మండలంలోని చారిత్రక రామలింగేశ్వరాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. వేదపండితుడు తాండ్ర నాగేంద్రశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారికి, ఆదిశంకరాచార్యులుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి హిందువు సనాతన ధర్మ పరిరక్షణ కోసం పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**శాస్త్రీయబద్ధంగా బీసీ కులగణన చేపట్టాలి**

నల్లబెల్లి, మే 2: శాస్త్రీయబద్ధంగా బీసీ కులగణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు లేవన్నారు. కేంద్రం వెంటనే అఖిలపక్షంతో సమావేశం ఏర్పాటు చేసి అందరి సలహాల మేరకు బీసీ కులగణన చేపట్టాని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ నాయకులు కడియాల క్రాంతి, కోల లింగయ్య, బొడిగె సిద్దూ, ముత్యాల రాజు పాల్గొన్నారు.

**గీసుగొండ కళాశాల ప్రిన్సిపాల్‌గా రమణాకర్**

గీసుగొండ, మే 2: గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా చందా రమణాకర్ నియమితులయ్యారు. ఇక్కడ పని చేసిన అశోక్‌రావు నాలుగు రోజుల క్రితం ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో రమణాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

**సీకేఎం రిటైర్డ్ ప్రొఫెసర్ మీనేశ్వర్‌రావుకు నివాళి**

పోచమ్మమైదాన్, మే 2: వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విశ్రాంత ఆచార్యులు జి.మీనేశ్వర్‌రావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు విశ్రాంత అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంతాపసభ నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ టి.సుధాకర్‌రెడ్డి, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ కోదండరామారావు, బారు విజయ్‌కుమార్, రామడుగు రమేశ్‌రావు, డాక్టర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ జి.శశిధర్‌రావు, అధ్యాపకుడు డాక్టర్ మండల సాంబయ్య, సూపరింటెండెంట్ జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ పంట రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**హార్టికల్చర్ జిల్లా టెక్నికల్ అధికారి రాకేశ్**


వర్ధన్నపేట: నల్లబెల్లి గ్రామంలో ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న హార్టికల్చర్ అధికారులు

వర్ధన్నపేట, మే 2: ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నందున ఆయిల్‌పామ్ మొక్కల రక్షణ కోసం రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ జిల్లా టెక్నికల్ అధికారి రాకేశ్ సూచించారు. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో రామ్‌చరణ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో రైతు సామంతుల సాంబయ్య సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటను స్థానిక అధికారులు, రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్నందున రైతులు మొక్కలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. ప్రధానంగా ఉన్న నీటితో పంటలను రక్షించుకునేందుకు రైతులు విధిగా డ్రిప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డ్రిప్‌కు 80 నుంచి 90 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందన్నారు. అంతేకాకుండా కొంతమంది రైతులు ఆయిల్‌పామ్ పంటను విక్రయించుకునే విషయంలో ఆందోళన చెందుతున్నారన్నారు. పంట చేతికొచ్చే సమయం దగ్గరలో ఉన్నందున త్వరలోనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పరిశ్రమలు కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నాయన్నారు. పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తారన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి అరుణ, ఫీల్డాఫీసర్ దేవరాజు, ఏవో విజయ్‌కుమార్, ఏఈవో శిరీష, నల్లబెల్లి, ఉప్పరపల్లి, వడ్లకొండ రైతులు పాల్గొన్నారు.

**ఆయిల్‌పామ్ తోటలతో అనేక లాభాలు**

పర్వతగిరి: మండలంలోని ఏనుగల్ గ్రామంలో రైతు అక్కల సంపత్‌రావు సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటలో నెక్కొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి తరుణ్, రామ్‌చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని తరుణ్ కోరారు. టన్ను గెలకు రూ. 21 వేల ధర పలుకుతుందని చెప్పారు. మొక్క ఎదుగుదలకు ఆటంకం కలగకుండా లేత మొక్కల పాదు చుట్టూ ఆకు చివరి అంచుకు మూడు వరుసల్లో జనుము పంట నాటాలని సూచించారు. జూన్ 20వ తేదీ వరకు జనుము ఎదుగుదలను కొనసాగించి ఆ తర్వాత జనుమును చిన్న ముక్కలుగా చేసి పాదుల్లో మల్చింగ్ వేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో డ్రిప్ ద్వారా మొక్కలకు నీరు అం దించాలన్నారు. కార్యక్రమంలో జైన్ ఇరిగేషన్ ఇంజినీర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ రిషీ, వినోద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య


## సుందరీమణుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- 14న వేయి స్తంభాల ఆలయం, ఖిలావరంగల్ సందర్శన
- హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద

హనుమకొండ, మే 2: ప్రపంచ దేశాల సుందరీమణులు ఈ నెల 14న వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో సీపీ సన్‌ప్రీత్‌సింగ్, ఇతర అధికారులతో పర్యటన ఏర్పాట్లు, భద్ర తా అంశాలపై వారు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్లు మాట్లాడుతూ.. నగర పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌కు సుందరీమణులు చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి వేయి స్తంభాల ఆలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. ఫొటో షూట్, వాహన పార్కిం గ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఖిలావరంగల్‌ను సందర్శిస్తారన్నారు. తర్వాత హరిత కాకతీయ హోటల్‌కు చేరుకుని డిన్నర్ అనంతరం హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్తారన్నారు. సమావేశంలో వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఏఎస్పీ మనన్‌భట్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- కలెక్టర్ సత్యశారద
- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు దావత్


విద్యార్థులను సత్కరిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, మే 2: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ సత్యశారద అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలల్లో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ దావత్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర నైపుణ్యం, వ్యక్తిగత వికాసంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలు చేరుకునేందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని కోరారు. స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం వల్లే గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. స్ఫూర్తి కార్యక్రమం సందర్భంగా తాను పాఠశాలలను సందర్శించినప్పుడు టాపర్లకు దావత్ ఇస్తానని మాట ఇచ్చానని, ఇప్పుడు నెరవేర్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఈవో జ్ఞానేశ్వర్, డీఆర్డీవో కౌసల్యాదేవి పాల్గొన్నారు.

## ఒకరిపై పోక్సో కేసు నమోదు


చెన్నారావుపేట, మే 2: యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఎస్సీ కాలనీలో అమ్మమ్మ వాళ్ల ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటున్న యువతిని అదే కాలనీకి చెందిన ప్రవీణ్ పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అనంతరం మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రవీణ్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సట్టా నిర్వాహకురాలి అరెస్టు

కరీమాబాద్, మే 2: విశ్వసనీయ సమాచారం మేరకు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లేబర్‌కాలనీ ప్రతాప్‌నగర్‌లో సట్టా నిర్వాహకురాలని శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద సట్టాకు సంబంధించిన స్లిప్స్, రూ. 5,300 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మిల్సకాలనీ పోలీసులకు అప్పగించారు.

**పాజిటివ్ ధోరణితో ముందుకెళ్లాలి**

కరీమాబాద్, మే 2: విధినిర్వహణలో సిబ్బంది పాజిటివ్ ధోరణితో ముందుకెళ్లాలని పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ అన్నారు. మామునూరులోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో పీటీసీ సిబ్బందికి పాజిటివ్ థింకింగ్ అంశంపై శుక్రవారం మెడిటేషన్ శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు. అనంతరం బ్రహ్మకుమారీలకు ప్రిన్సిపాల్ పూజ జ్ఞాపికలు అందజేశారు. కార్యమంలో పీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.


బ్రహ్మకుమారికి జ్ఞాపిక అందజేస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ పూజ